## ≋ చిత్రజగత్ ≋

### కొత్తపన్ను

సెంట్రల్‌గవర్నమెంటువారు సినిమాపరిశ్రమాభివృద్ధివిషయమై ప్రత్యేకశ్రద్ధ తీసుకొంటున్నారు. భారతదేశసినిమా పరిశ్రమాభివృద్ధికై ఒక టెక్నికల్ విద్యాలయాన్ని స్థాపించాలనినిర్ణయించారు. ఈవిద్యాలయ నిర్మాణానికి షుమారు 14 లక్షలని, ఏటేటా ఖర్చు 10 లక్షలని. అంచనా వేశారు. నిర్మాణానికి కావలసినడబ్బు గవర్నమెంటువారుయిస్తారు. ఏటేటా ఖర్చుకు భారతదేశంలో ప్రదర్శింపబడే ప్రతిఅడుగు ఫిలింకు మూడుఅణాలో నాలుగణాలో పన్ను విధించవలసిందిగా ప్రతిపాదించారు. ఈ విషయాన్ని నిర్ణయించటానికై ఫిబ్రవరి నెలాఖరులోగా భారతదేశ వివిధప్రాంతాలనుండి సినిమాపరిశ్రమ ప్రతినిధులు ఢిల్లీలో కలుసుకొంటారు. యీ విద్యాలయం బొంబాయిలోనె వుంటుంది. విదేశాలనుండి ఈదేశానికి దిగుమతిఅయ్యే సినిమాలమీదమాత్రం ఈపన్ను విధించటం భావ్యం అని కొందరభిప్రాయపడ్డారు. ఆదే సబబు.

### ప్రమాదం.

భారతదేశ సినిమాపరిశ్రమ యీ పసితనంలోనే పెద్దప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. విదేశీయుల దృష్టిఅంతా భారతదేశంమీదవుంది. త్వరలో హాలీవుడ్‌వారు మనదేశంలో పునాదులు దింపేసూచనలు గోచరిస్తున్నాయి. మనపరిశ్రమలోనివారంతా ఏకమై యీప్రమాదాన్ని ఎదుర్కోవాలి. అప్పుడే డిస్నీ ఆధ్వర్యాన ఒక విదేశబృందం భారతదేశ సినిమాపరిశ్రమ స్థితిగతులను పరిశీలించటానికని దిగబడింది. 'భారతదేశ ప్రజలవిషయమై, సమస్యలవిషయమై ప్రపంచం చాలాశ్రద్ధతో గమనిస్తోంది. మేము కేవలం మీ సినిమాపరిశ్రమను పరిశీలించి, సత్యాన్ని ప్రపంచానికి చాటటానికేవచ్చాం. అంతే' అని డిస్నీగారంటున్నారు. ఓహో! ఎంతదయ! రానున్నప్రమాదాన్ని గుర్తించి అందరు ఏకమై యీపరిశ్రమనైనా రక్షించుకొంటారని ఆశిస్తున్నాం.

* * *

మాస్కోలో పసిపిల్లలకు ప్రత్యేకమైన సినిమా ప్రదర్శనశాలలు. ప్రదర్శనాలువున్నవి. పెద్దలయీ ప్రదర్శనాలకు వెళ్ళాలంటే పిల్లల సహాయంతోనే పోవాలి.

• • •

బాంబేటాకీస్‌వారి కిస్మత్ 122 వారాలుగా ఒకే థియేటరులో కలకత్తాలో ఆడుతూంది.

• • •

బాంబే నేషనల్‌స్టూడియోవారు బాంబే, లాహోరు మద్రాసులలో ఒకేసారి చిత్రనిర్మాణం మొదలు పెట్టారు. మద్రాసు జెమినీలో 'రుక్మాంగద' అరవంలో తీస్తున్నారు. ఎంత దౌర్భాగ్యం!

* * *

చిత్రపు సోదరుల దర్శకత్వాన కోలాహలంలో 'బ్రహ్మరథం' చిత్ర ప్రారంభోత్సవం జరిగింది. నిర్మాతలు వెంకటరామాపిక్చర్సువారు. కథ పౌరాణికం. అలవాటుప్రకారం అందరూ ఆశీర్వదించారు బాగుండాలని. ఎవరు తమ్ముడాడుకవక!

* * *

ప్రఖ్యాత సంగీత దర్శకుడు తిమిర్‌బరన్ స్వయంగా 'సాంగ్ ఆఫ్ ఇండియా' లేక ఆజాద్ హింద్ అనే చిత్రాన్ని బెంగాలీ, హిందీ భాషలలో తయారు చేస్తున్నారట.

* * *

రామేశ్వరశర్మ 'జగద్గురు శంకరాచార్య' జీవిత చరిత్ర చిత్రంగా తీస్తారట.

* * *

బాంబేటాకీస్‌వారు రవీంద్రుని 'నౌకాడుబీ' చిత్రం తీస్తారు. నితిన్‌బోస్ డైరెక్టరుగా నియమింపబడినాడు.

• • •

సైగల్ స్వయంగా ప్రఖ్యాత పర్షియా కవిగలీబ్ జీవిత చరిత్రను చిత్రంగా తయారు చేయనున్నారట.

* * *

లంక సత్యం దర్శకత్వాన భక్త తులసీదాస్ చిత్రం శరవేగంతో తయారవుతూంది.

* * *

మొన్ననే దుర్గాఖోటే విమానం కొన్నది. ఆర్. ఏ. ఎఫ్. నుంచి తిరిగివచ్చిన ఆమె భర్త పౌరదికి విమానంకొన్న ప్రథమ సినిమాతార ఈమే

## సమీక్ష

గాంధేయవిజయం: రచయిత శ్రీ యడ్లపల్లి కోటయ్య. గాంధీజీ నిర్మాణ సూత్రాల హృదయంగమ జాతీయనాటకం యిది. గాంధీమహాత్ముని నిర్మాణ సూత్రాలనన్నిటిని ఒక కథలో చొప్పించి అల్లిన అల్లిక బాగుంది. రచనకొంత హాస్యవర్ధకతనే అవలంబిస్తోంది. ముఖ్యంగా వ్యంగ్యాలు మానేస్తే బాగుంటుంది. జాతీయ వుద్రేకాన్ని కలిగించేపద్యాలు వచనాలు, చాలా బాగున్నవి. ప్రదర్శనకు అమిత సులభంగావున్న నాటకం. శ్రీ యడ్లపల్లివారిదివరకు యీలాంటి జాతీయ నాటకాలు వ్రాసి ప్రజాసేవ చేసివున్నారు. ఇకముందు చేయగలరని ఆశిస్తున్నాం.

వెల రు. 1-8-0 ప్రాప్తిస్థానం.

ది మోడరన్ పబ్లిషర్స్, తెనాలి.

### స్వతంత్ర

ఖాసా సుబ్బారావుగారి సంపాదకత్వాన వెలువడే ఇంగ్లీషు సచిత్రవార పత్రిక. ప్రతి వెల ఆరణాలు. ప్రథమ సంచిక అందుకున్నాం. ఖాసాగారి 'సైడ్ లైట్స్' మరల దర్శనమిస్తున్నాయి యిందులో. ప్రఖ్యాత రచయితల వ్యాసాలతో దర్శనమిస్తోంది పత్రిక. ఖాసావారి పత్రికద్వారా ద్విగుణీకృత ఉత్సాహంతో దేశసేవచేస్తారని. వారి పత్రికానిర్వహణాభిప్రాయాలను కార్యతలను అమలు పెడతారని ఆశిస్తున్నాం.

## గుఱ్ఱాన్ని పట్టిస్తే రు 25 లు యిస్తా.

వాతలూకు, నాలుగుకాళ్లగిట్టలమీద కొంత వరకు తెలుపు, ముఖముమీద తెల్ల పట్టా, మెడజూలు నలుపు, తోక చెంద్రుకాలు నలుపు. 6½ జాన యెత్తు, షుమారు రు 500 లు క్రయంచేసే గుఱ్ఱం కలిగిరి చెర్లో మేస్తూ మొన్న 17 తేది నుండి కనుపడకున్నది. పోలీసుకుతెలిపిన రు 25 లు యిస్తాను.

సయ్యద్ సైదుమియా,
బుచ్చిరెడ్డిపాళెం, నెల్లూరుజిల్లా.

## మహాశివరాత్రి ప్రదర్శనము

నెల్లూరు పురమందిరమున

నెల్లూరు జిల్లాబోర్డు ఉపాధ్యాయ నాట్యమండలివారి

2-3-46 రాత్రి 10 గం. శనివారము

### భక్త మార్కండేయ

రేట్లు వరుసగా: రు. 5, 3, 2, 1, అ. 0-6-0

యముడు .... ఆకిరి మల్లికార్జున

మరుద్వతి .... యం. రాజామణి

మిగతావారందరూగూడా ఉపాధ్యాయ నటీనటులే

---

కనిగిరి అడిషనల్ డి. ము. కోర్టులో

So No. 12/46

వాది: బండారు చినవెంకటేశం

ప్రతివాది: హెడ్‌రేఖాయి ధనపాల జయరామిరెడ్డి

మీరు వాదిపేరటికి 10-12-42 తేదిన వ్రాసియిచ్చిన ప్రోనోటుమీదట్టి రు 70-0-0 లకు మీపయిన వాది యీనెంబరు దావాచేసియున్నారు గనుక ఇందు విషయమై మీకేమైనా ఆక్షేపణలున్నయెడల వాయిదాయగు 28-2-46 తేదిన పగలు 11 గంటలకు కోర్టుకు హాజరయి తెలుపుకోవలసినది.

పీసుపర్తి వెంకటసుబ్బయ్య వాదిఅడ్వకేటు.

---

కనిగిరి అడిషనల్ డి ము. కోర్టులో

S. C. 526/45

వాది: పచ్చిపులుసు చిన్నయ్య

ప్రతివాదులు: (1) బత్తుల నరసింహారావు వగైరా
సాకీన్ గూడూరు

1 ప్రతివాదికి తెలియచేయునది యేమనగా:—

వాదిపేరటికి 1 ప్రతివాది 26-9-42దిన వ్రాయించియిచ్చిన ప్రోనోటుమీదట్టి రు 278-11-0లకుదావా చేసినందుకు నోటీసునిమిత్తం 11-3-46దికి వాయిదా వేసియున్నారు గనుక 1 ప్రతివాదికేమయినా ఆక్షేపణలున్నయెడల పై వాయిదారోజు కోర్టువారి యెదుట హాజరయి 1 ప్రతివాదిగల ఆక్షేపణలు తెలుపుకోవలయును.

పీసుపర్తి వెంకటసుబ్బయ్యగుప్త.
వాది అడ్వకేటు.


రెండో వారం — నెల్లూరు క్రొత్తహాల్లో

మాయలో జీవిస్తున్న భూతకోటికి మార్గము జూపించు అమర సందేశం

కన్నాంబ
మాలతి
మంగళం
జోషీ
కల్యాణి
సుందరమ్మ
కమల
రాజేశ్వరి
—మరెన్నో




అద్దంకి
కృష్ణమూర్తి
గౌరీపతిశాస్త్రి
సదాశివరావు
సుబ్బారావు
శివరాం
విశ్వనాథం
గండికోట
—యింకా

మాయా మచ్ఛీంద్ర

ఆరోవారం
బెజవాడ | కాకినాడ
రాజమండ్రి | తెనాలి

త్వరలో
విజయనగరం | కర్నూలు
మచిలీపట్నం | తదితర....

ఆంధ్ర — డిస్ట్రిబ్యూటర్లు — దత్తమండలాలకు
ఫేమస్ ఫిలింసు సర్క్యూట్ - నెల్లూరు.


Edited, Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street Nellore,